తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
ఆదివారం
10 నవంబర్ 2024
పేజీలు : 08

# న్యాయ సేవాధికార సంస్థలు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాయి

- ప్రాథమిక హక్కులు విధుల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉంది
- రాష్ట్ర హైకోర్టు జస్టిస్ సుజయ్ పాల్
- అంబేద్కర్ భవన్లో న్యాయ సేవాధికార సంస్థ దినోత్సవం

**వరంగల్ బ్యూరో నవంబర్ 09 (జనం సాక్షి) :** న్యాయ సేవాధికార సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అంబెద్కర్ భవన్, హనుమకొండలో నిర్వహించిన కార్యక్రమానికి హైకోర్టు న్యాయమూర్తులు (తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, ఎక్సిక్యూటివ్ చైర్మన్) జస్టిస్ సుజయ్ పాల్ మరియు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, సభ్య కార్యదర్శి పంచాక్షరి, వరంగల్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ, వరంగల్-చైర్మన్ బి.వి.నిర్మలా గీతాంబ మరియు హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ-చైర్మన్ సి.హెచ్.రమేష్ బాబు, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయమూర్తులు, కమీషనర్ ఆఫ్ పోలీస్-అంబర్ కిషోర్ జా, వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్స్ డా.సత్య శారదా, పి.ప్రావీణ్య, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థల కార్యదర్శులు ఎం.సాయికుమార్, క్షమాదేశ్ పాండే మరియు వివిధ ప్రభుత్వ ఉన్నత అధికారులు, వరంగల్ హనుమకొండ జిల్లాల భారత్ సేవన్ ప్రెసిడెంట్స్




తీగల.జీవన్ గౌడ్, యం.రమేష్ బాబు, తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్లు బైరపాక జయకర్ సిరికొండ సంజీవరావు మరియు ఉమ్మడి జిల్లాల న్యాయవాదులు, డి.డబ్ల్యు.ఓ., డిఆర్డిఏ, మెప్మా, సఖి, భరోసా, బీసీ వెల్ఫేర్, మైనారిటీ, డి.యం.హెచ్.ఓ., చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి (అడ్మినిస్ట్రేషన్ జడ్జి) మిగతా 2లో..

## కాకతీయ కళాఖండాలు అద్భుతం

### హైకోర్టు న్యాయమూర్తి సుజోయ్ పాల్

**వరంగల్ ఈస్ట్, నవంబర్ 09 (జనం సాక్షి) :** చారిత్రక నేపథ్యం కల్గిన ఓరుగల్లు ను సందర్శించిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ దంపతులతో పాటు వరంగల్,హన్మకొండ జిల్లాల నాయముర్తులు వారి వెంట సందర్శించారు. వారికి కాకతీయ కళాఖండాలు గురించి టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ సూర్య కిరణ్, పర్యటక శాఖ ఖిలా వరంగల్ గైడ్ దేనబోయిన రవియదవ్ వారికి చరిత్రను వివరించారు. వారి వెంట వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్,పోలీస్ ఉన్నాధికారులు కేంద్ర పురావస్తు కోఆర్డినేటర్ శ్రీకాంత్, సౌండ్ , లైట్ షో ఇన్చార్జి గట్టికొప్పుపాల్గొన్నా, డివిజన్ కార్పొరేటర్లు ఉమ దామోదర్ యాదవ్,బోగి సువర్ణ సురేష్ పాల్గొన్నారు . వారు సౌండ్ , లైట్ షో ని వీక్షించారు.





## కులగణన సర్వేలో తప్పులు దొర్లితే చర్యలు

- కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**పాలకుర్తి నవంబర్ 09 (జనంసాక్షి) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుల గణన సర్వేలో ఎలాంటి తప్పులు దొర్లకుండా సమగ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పేర్కొన్నారు, శనివారం పాలకుర్తి గూడూరు గ్రామాల్లో చేస్తున్న సర్వేను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 130 మంది ఎన్యుమరెటర్ లను ఉంచామని తెలిపారు, సర్వే ఫారంలో ఉన్న 75 ఖాళీలను పూర్తిగా నింపాలని అన్నారు, కులగణన సమగ్రంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు, సమగ్ర కుల గణన ఫారం ను కాలి లేకుండా పూర్తిగా నింపాలన్నారు, రోజుకు 10 ఇండ్లు మాత్రమే సర్వే చేయాలని అన్నారు, తప్పులు దొరలకుండా ప్రతిదీ క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు, సర్వేకు వచ్చే ఎన్యుమరేటర్ లకు ప్రజలు సహకరించాలన్నారు, ఆయన వెంట తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ఆవుల రాములు, ఎంఈఓ పోతుగంటి నరసయ్య, నయా తాసిల్దార్ వేణుగోపాల్ రెడ్డి, ఆర్ఐ రాకేష్, తదితరులు ఉన్నారు.



## భక్తులకు సౌకర్యవంతంగా జాతర నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ అద్వైత కుమార్ సింగ్

**మహబూబాబాద్ బ్యూరో (జనంసాక్షి) :** జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కురవి మండలం కందికొండ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి, (వెంకటేశ్వర స్వామి) జాతర ఏర్పాట్లను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా కురవి మండలం కందికొండ గ్రామంలో జరుగు జాతరను ఎలాంటి ఇబ్బందులు లేకుండా భక్తులకు సౌకర్యవం తంగా జాతర నిర్వహించేందుకు, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ, తదితర అన్ని విభాగాల సిబ్బంది పనిచేయాలని సూచించారు. రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని పార్కింగ్ స్థలం వేరుగా ఏర్పాటు చేయాలని, భక్తుల రద్దీకి అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కురవి మండల ప్రత్యేక అధికారి నరసింహా స్వామి, తహసిల్దార్ సునీల్ రెడ్డి, ఎంపీడీవో వీరబాబు, సంబంధిత ఇంజనీరింగ్ సిబ్బంది ఉన్నారు.

# మృతుడు శ్రీను కుటుంబానికి బిఆర్ఎస్ అండ

- కేసీఆర్ ను కలిసిన శ్రీను కుటుంబ సభ్యులు
- రూ.3 లక్షలు ఆర్థిక సహాయం అందించిన మాజీ సీఎం కేసీఆర్
- శ్రీను కుటుంబానికి న్యాయం జరగకపోతే మేకల తండాను సందర్శిస్తా
- మాజీ సీఎం కేసీఆర్



**పాలకుర్తి, నవంబరు 09(జనం సాక్షి) :** గత నెలలో పోలీస్టేషన్లో తనకు న్యాయం జరగలేదని ఒంటిపై పెట్రోల్ పోసుకొని. ఆత్మహత్యకు పాల్పడిన మండలంలోని కొండాపురం శివారు మేకల తండాకు చెందిన శ్రీను కుటుంబ సభ్యులు శనివారం హైదరాబాద్ లోని మాజీ సీఎం కేసీఆర్ ను కలిశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తో కలిసి తమ కుమారుడుకు జరిగిన అన్యాయాన్ని తల్లిదండ్రులు, మంక్తి, యాకూబ్ కేసీఆర్ కు వివరించారు. శ్రీను కుటుంబానికి న్యాయం జరుగకపోతే జనవరిలో మీ ఇంటికి వస్తానని భరోసా కల్పించారు. మాజీ మంత్రి దయాకర్ రావు సమక్షంలోనే శ్రీను తల్లిదండ్రులకు రూ. 3 లక్షల చెక్కురు మాజీ సీఎం కేసీఆర్ అందచేశారు. వారితో జరుపుల బాలూనాయక్, పసునూరి నవీన్, ఎల్లయ్య, బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పుష్కూరి శ్రీనివాసరావు, నునావత్ నరసింహ నాయక్, గాంధీ నాయక్, జరుపుల బాలు నాయక్, రాంసింగ్, ఉన్నారు.



## మేకల కొట్టంలో మహిళ దారుణహత్య

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** మేకలు కాసుకుంటూ జీవిస్తున్న ఓ మహిళ మేకల కొట్టంలో దారుణ హత్యకు గురైన సంఘటన భూపాలపల్లి మండలంలోని గుర్రంపేటలో చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. భూపాలపల్లి మండలం గుర్రంపేట గ్రామానికి చెందిన సకినాల సరస్వతి(35) భర్త కొద్ది సంవత్సరాల క్రితం మృతిచెందగా, సరస్వతి మేకలను కాస్తూ జీవనం గడుపుతుంది. ఈ క్రమంలో శుక్రవారం మేకలను మేపుకుని వచ్చిన సరస్వతి తెల్లవారి అదేకొట్టంలో హత్యకు గురై కనిపించింది. శనివారం ఉదయం మేకల కొట్టం శుభ్రం చేసేందుకు వెళ్లిన ఇతర కాపరులకు హత్యకు గురైన సరస్వతి మృతదేహం కనిపించడంతో గ్రామ పెద్దలకు, పోలీసులకు సమాచారం అందించారు. మృతురాలు కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు డాగ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్ బృందాలతో రంగంలోకి దిగిన పోలీసులు కేసు దర్యాప్తు ముమ్మరం చేశారు.

# ధాన్యం కొనుగోళ్లకు ప్రత్యేక అధికారులను నియమించాలి

- ప్రతిమిల్లుకు సిబ్బందిని నియమించాలి
- రైతులకు సకాలంలో చెల్లింపులు చేయాలి
- జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో ధాన్యం కొనుగోళ్ళు, ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియపై రెవెన్యూ, పంచాయతి రాజ్, విద్యా, మండల ప్రత్యేక అధికారులతో శనివారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ కేటాయించిన మిల్లుల్లో ఆన్లైన్ నమోదు ప్రక్రియ పర్యవేక్షణకు ప్రతి మిల్లుకు సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. ఆన్లైన్ చేయడంలో జాప్యం జరిగితే రైతులకు పేమెంట్స్ చెల్లింపు ఆలస్యం అవుతుందని అందువల్ల ఆన్లైన్ చేయడంలో జాప్యం జరుగకుండా చూడాలని కోరారు. ఓపిఎమ్మెస్ ఎంట్రీ నూరుశాతం పూర్తి చేయాలని సూచించారు. రైతు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తేగానే ముందుగా ట్యాబ్ లో ఎంట్రీ నమోదులను పరిశీలించాలని తెలిపారు. రైతు వివరాలను వ్యవసాయ అధికారులు పక్కాగా నమోదులు చేయాలని తెలిపారు. పేమెంట్స్ ప్రక్రియ పర్యవేక్షణకు తహసీల్దార్లను ప్రత్యేక అధికారులుగా నియమించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రావడం లేదని అలసత్వం వహించొద్దని మనం కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉండాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం ట్యాగ్ చేసిన మిల్లులకు రవాణా చేయాలని, రవాణాలో జాప్యం కావొద్దని తెలిపారు. ఓపిఎమ్మెస్ చేయడంలో ఆలస్యం జరిగితే చెల్లింపుల్లో జాప్యం జరుగుతుందని బాగా ఫోకస్ చేయాలని ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియపై ప్రతి రోజు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్యాడి క్లీనర్లు, తేమ శాతం కొలిచే యంత్రాలు, తార్పాలిన్లు తదితర పరికరాలు కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని ఆయన తెలిపారు.

**సేకరించిన డేటాను రహస్యంగా ఉంచాలి..**

కుటుంబ సర్వే ప్రక్రియలో ఇంటింటి నుండి ఎన్యూమరేటర్లు సేకరించిన డేటాను రహస్యంగా ఉంచాలని జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. జిల్లాకేంద్రంలో శనివారం ఆయన సర్వేను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల నుండి తీసుకున్న సమాచారం బయటికి వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. సర్వే ఫారాలను భద్రపరచాలని తెలిపారు. క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించాలని ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సర్వే చేయాలని సూచించారు. డేటా ఎంట్రీ జరుగుతున్న ప్రాంతంలోకి ఇతరులను అనుమతించొద్దని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సిపిఓ బాబురావు, డిపిఓ నారాయణ రావు, డిఆర్డీఓ అవినాష్, డిఈఓ రాజేందర్, బిసి సంక్షేమ అధికారి శైలజ పాల్గొన్నారు.

## సర్వే సిబ్బందికి సహకరించండి



**బెల్లంపల్లి, నవంబర్ 9 (జనంసాక్షి) :** సర్వే సిబ్బందికి వార్డు ప్రజలు సహకరించాలని పదహారో వార్డు కౌన్సిలర్ ఎలిగేటి సుజాత శ్రీనివాస్ కోరారు. శనివారం బెల్లంపల్లి పట్టణం పదహారో వార్డులో చేపట్టిన సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్య, ఉపాధి, కుల సమాచార సేకరణ సర్వేలో వార్డు ప్రజలు పాల్గొని సర్వే అధికారులకు సమాచారం అందించి సహకరించాలని అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు సబ్బని రాజనర్సు, ఎలిగేటి లక్ష్మీనారాయణ, ఎన్యూమరేటర్ వసుంధర, ఆర్ పి అరుణ పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడిగా పర్లపెల్లి కుమార్



**చిట్యాల నవంబర్ 9 (జనంసాక్షి) :** ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడిగా నవాబుపేట గ్రామానికి చెందిన పర్ల పెల్లి కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు కొత్తూరి రవీందర్ తెలిపారు. మండల ఉపాధ్యక్షుడిగా పుల్ల అశోక్, ప్రధాన కార్యదర్శిగా నేరెళ్ల రమేష్ ,కోశాధికారి రత్న రమేష్, కార్యదర్శి మట్టెవాడ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు కొత్తూరు రవీందర్ ఒక ప్రకటన తెలిపారు.

## పాడి కౌశిక్ రెడ్డిపై పోలీసుల దాడిని ఖండిస్తున్నాం

- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లకావత్ నరసింహ నాయక్



**గోవిందరావుపేట, నవంబర్ 8 (జనం సాక్షి) :** దళిత బంధు రెండవ విడత లబ్ధిదారుల కోసం డిమాండ్ చేస్తున్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై పోలీసుల దాడిని బీ ఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆ పార్టీ మండల అధ్యక్షులు లాకావత్ నరసింహ నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో నరసింహ నాయక్ మాట్లాడారు. అంబేద్కర్ విగ్రహం సాక్షిగా హుజురాబాద్ చౌరస్తాలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై పోలీసులు దాడి చేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. కౌశిక్ రెడ్డి పై జరిగిన దాడిని ప్రజలు ప్రజా సంఘాలు మేధావులు తీవ్రంగా ఖండించాలని, ప్రభుత్వాన్ని ప్రశ్నించడంలో బీఆర్ఎస్ కు అండగా ఉండాలని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలు హామీలను అమలుపరచడంలో దారుణంగా వైఫల్యం చెందిందని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణము అరకొరగా ఉచిత కరెంటు తప్ప మిగతా దేవి పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని అన్నారు. గ్యాస్ సబ్సిడీ నామమాత్రంగానే ఉందని, కళ్యాణ లక్ష్మి లో తులం బంగారం జాడేలేదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ రాక్షస పాలన కొనసాగుతుందని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ప్రజాభిమానాన్ని కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ ప్రజల దృష్టిని మళ్లించేందుకే సర్వే ప్రారంభించిందని అన్నారు. సన్నధాన్యం ఖరీదు చేస్తామన్న ప్రభుత్వం ఇప్పటివరకు మండలంలో ఒకటి రెండు చోట్ల మాత్రమే నామమాత్రపు ఖరీదులు చేసిందని ఖరీదు చేసిన ధాన్యాన్ని ఇప్పటివరకు తరలించకుండా తాత్సారం చేస్తున్నారని అన్నారు. కే ఎన్ ఎం రకాన్ని మాత్రమే ఇప్పటివరకు ఖరీదు చేశారని మిగతా రకాల సన్నధాన్యం పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. హామీలు అమలు అయ్యేవరకు పోరాటం తప్పదని అందరూ కలిసి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలోబీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు రుద్రబోయిన మల్లేష్ గౌడ్ సీనియర్ నాయకుడు అజ్మీర లక్ష్మణ్ నాయక్ రాజు వస్రం నాయక్ జాస్తి శ్రీనివాసరావు మూడు రాజు కుర్రథిరాం దేవా రాథోడ్ మిట్టు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ సేవాధికార సంస్థలు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాయి

జస్టిస్ మౌషుమీ భట్టాచార్య వర్చువల్ గా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జస్టిస్ సుజయ్ పాల్ మాట్లాడుతూ "ప్రజలకు ప్రాథమిక హక్కులు-విధులు గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఉచిత న్యాయ సహాయం అనేది స్వాతంత్రం రాక ముందు నుంచే ఉంది. స్వాతంత్ర్యం రాకముందు సుభాష్ చంద్రబోస్ కు టీమ్ ఆఫ్ ఇండియన్ అడ్వకేట్స్ కలిసి సుభాష్ చంద్రబోస్ కు ఉచిత న్యాయం అందించారు. అప్పటి నుండే ఉచిత న్యాయ సహాయానికి బీజం పడింది. ఈ భారత న్యాయ విధానం బ్రిటిష్ వారికి కూడా నచ్చింది. ఆనాటి నుండే భారత రాజ్యాంగంలో లిఖిత పూర్వకంగా ఉచిత న్యాయ సహాయానికి దారి తీసింది. అంగన్వాడి, ఆశా కార్యకర్తలు మరియు స్వయం సహాయక సంఘాలు గ్రామాలలోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటారు కనుక న్యాయ సేవాధికార సంస్థలు వీరి ద్వారా గడపగడపకు న్యాయ సేవలు అందించే ఏర్పాటు చేయాలి. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలలో కమ్యూనిటీ మీడియేషన్ వ్యవస్థను ఏర్పాటు చేశాము ఇది సమర్థవంతంగా పనిచేస్తూ ప్రజల మధ్య వివాదాలను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరిస్తున్నాయి. ప్రజలకు న్యాయం అందించే ప్రక్రియను కార్యనిర్వాహకులు క్షేత్ర స్థాయిలో న్యాయ సేవాసంస్థలు అందర్నీ భాగస్వామ్యం చేసుకొని కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో న్యాయ సేవా సంస్థలు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాయని సంతోషాన్ని వ్యక్తపరిచారు.పూర్వకాలంలో విడాకుల మాట చాలా తక్కువగా వినేవాళ్ళం కానీ, ప్రస్తుతం భార్యాభర్తలు విడాకులు తీసుకోవడం సర్వసామాన్యం అయిపోయింది. ఇది చాలా బాధాకరమైన విషయం. మధ్యవర్తిత్వం ద్వారా భార్యాభర్తలకు కౌన్సిలింగ్ ఇప్పించి తిరిగి వారి వైవాహిక జీవితాన్ని కొనసాగించేలా చర్యలు చేపడుతున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్య కార్యదర్శి పంచాక్షరి మాట్లాడుతూ " సత్వర న్యాయం సమన్యాయం. న్యాయ సేవాధికార సంస్థల విశిష్టతను గ్రామస్థాయిలో కూడా విస్తృతపరచాలని తెలిపారు. న్యాయ సేవా సంస్థల స్కీముల గురించి ప్రజలకు అవగాహన కల్పించి, వారికి లబ్ధి కలిగేలా న్యాయ సేవాధికార సంస్థలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డి.డబ్ల్యు.ఓ., శ్రీ గురు దేవా చారిటబుల్ ట్రస్ట్ మరియు కే. ఎస్.ఎం. ఫౌండేషన్ ల ద్వారా వైకల్యం కలిగిన వారికి లింబ్స్, వీల్ చైర్లు, ట్రై-సైకిల్స్, స్వయం సహాయక సంఘాలకు చెక్కులను అందించారు. కె.యస్.యం. ఫౌండేషన్ ద్వారా రెండు లాప్ టాప్ లను అందించడం జరిగింది.

## సబ్ మార్కెట్ యార్డ్‌ను తనిఖీ చేసిన చైర్మన్ అశోక్ రెడ్డి



**బేల, నవంబర్ 9 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డ్ ను శనివారం మార్కెట్ చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మార్కెట్ యార్డులో సోయా కొనుగోలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ సోయా కొనుగోలులో అధికారులు వసూళ్లకు పాల్పడుతున్నారని తన దృష్టికి వచ్చిందని అధికారులు ఎవరైనా రైతుల దగ్గర నుండి డబ్బులు వసూలు చేస్తే కచ్చితంగా పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ విలాస్ పాటిల్, డైరెక్టర్ మడావి చంద్రకాంత్, సంజయ్ గుండావార్ తదితరులు ఉన్నారు.

## పెద్దమ్మ గుడికి విరాళం



**స్టేషన్ ఘన్పూర్, నవంబర్ 09 (జనం సాక్షి) :** మూడు రోజుల నుండి మన తాటికొండ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమానికి, గుడి నిర్మాణానికిగాను తాటికొండవాస్తవ్యులు గ్రామ మాజీ సర్పంచ్ చల్లా ఉమా సుధీర్ రెడ్డి, స్టేషన్ ఘన్‌పూర్ మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి శనివారం రోజున ముదిరాజ్ సంఘానికి తమవంతు సాయంగానేనున్నా అంటూ 2లక్షల రూపాయలు విరాళం అందజేశారు. వారికి ముదిరాజ్ సంఘం తరపున శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పోగుల సారంగపాణి పరామర్శ



**స్టేషన్ ఘన్పూర్, నవంబర్ 09 (జనం సాక్షి) :** ఘనపూర్ మండలంలోని చాగల్ గ్రామంలో చెప్పల వెంకటయ్య కుమారుడు చెప్పాల ప్రభాకర్ మృతి చెందారు. విషయం తెలుసుకున్న జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, స్టేషన్ ఘనపూర్ మండలసర్పంచులఫోరమ్ మాజీ అధ్యక్షుడు,జనగాం జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు పోగుల సారంగపాణి శనివారం వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గ్రామంలో పసునూరి వేణుగోపాల్ కుమా రుడు పసునూరి సాయికిరణ్ మృతి చెందడం జరిగిం ది. విషయం తెలుసుకున్న మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు పోగుల సారంగపాణి శనివారం పార్థి వ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదిరెడ్డి రాఘవరెడ్డి,చేపూరి ప్రభాకర్,పొన్న రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ సంస్థాగత ఎన్నికల కార్యాచరణ


**భూపాలపల్లి, నవంబర్ 9, (జనం సాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో సంస్థాగత ఎన్నికల కార్యాచరణ వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఏడు నూతు ల నిషి ధర్ రెడ్డి మాట్లాడుతూ సంస్థాగత ఎన్నికలకు సంబంధించి నాయకులకు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. బూత్ కమిటీ ఏర్పాటుకు తప్పకుండా 100 సభ్యత్వాలు చేసి ఉండాలని, మండల కమిటీ ఏర్పాటుకు తప్పకుండా బూత్ లలో 100 సభ్యత్వాలు చేసి ఉండాలని, 11-13 తేదీలలో మండల స్థాయి ఎన్నికల కార్యాచరణ నిర్వహించాలని, ఈ నెల 18 నుండి బూత్ కమిటీల నియామక ప్రక్రియ మొదలవుతుందని, ప్రతి మండలంలోని ముఖ్య నాయకులు ప్రతి బూత్ ని బూత్ కమిటీకి అర్హత సాధించేలా కృషి చేయాలని కోరారు.

## ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు
# ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలి

- నిర్మాణపరంగా మాదిగ ప్రజల్ని సంఘటితం చేద్దాం
- ఎమ్మెస్పీ జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ



**రఘునాథపల్లి (జనంసాక్షి) :** అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ అమలులోకి తీసుకువచ్చిన తరువాతనే ఉద్యోగాలు భర్తీ చేయాలని ఎమ్మెస్పీ జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ డిమాండ్ చేశారు. రఘునాథ పల్లి మండల కేంద్రంలోని ఏఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ అనుబంధ సంఘాల రఘునాథ పల్లి మండల నూతన కమిటి ఎన్నిక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల సుధాకర్ మాదిగ అధ్యక్షత వహించగా ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ జాతీయ నేతలు బొడ్డు దయాకర్ మాదిగ, వేల్పుల సూరన్న మున్నూరుకపు గార్లతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి ఎస్సీ వర్గీకరణ అమలులో చేయడంలో దేశంలోనే తొలి రాష్ట్రంగా తెలంగాణను నిలబెడతామని అసెంబ్లీ ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని అన్నారు ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేసి మాదిగలకు ద్రోహం చేశాడని అన్నారు ఎస్సీ రిజర్వేషన్ కేటగిరిలోని టీచర్ పోస్టుల్లో 80% పైగా మాలలకే చెందాయని అన్నారు రేవంత్ రెడ్డి మాలల ఒత్తిడికి తలొగ్గి ఎస్సీ కేటగిరి ఉద్యోగాలన్ని మాలలకు దోచిపెడుతున్నాడని అన్నారు తక్షణమే ఉద్యోగాల భర్తీ నిలిపివేయాలని అన్నారు ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ కు ఎస్సీ వర్గీకరణను వర్తింపజేస్తామని అవసరమైతే అందుకు ఆర్డినెన్సు తీసుకువస్తామని అసెంబ్లీలో ప్రకటించిన రేవంత్ రెడ్డి ఆ ప్రకటనకు ఎందుకు కట్టుబడి లేదు అని ప్రశ్నించారు కమిటీలు,కమిషన్ల పేరుతో కాలయాపన చేయకుండా తక్షణమే ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలి అప్పటి వరకు ఉద్యోగ నియామకాలన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు ఎస్సీ వర్గీకరణ అమలు కోసం డిసెంబర్ 21 న లక్షలాది మందితో హైదరాబాద్ లో మాదిగల ధర్మయుద్ధ ప్రదర్శన నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమలన్ని జయప్రదం చేయడానికి నాయకులు కార్యకర్తలు శ్రమించాలని అన్నారు రాజకీయాలకు అతీతంగా మాదిగ ప్రజల్ని సంఘటితం చేయడానికి కృషి చేయాలని నూతన కమిటీలను నిర్మాణం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు కొయ్యడ మల్లేష్ మాదిగ, వీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి కుమార్, ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు గద్దల కిషోర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పైసా రాజశేఖర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల మహేష్ మాదిగ, ఎమ్మెస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉదయ్ మాదిగ, ధర్మశాల రవి మాదిగ,మచ్చ అబ్బయ్య మాదిగ,సుంచు సురేందర్ మాదిగ, తాళ్ళపల్లి ఎల్లయ్య మాదిగ,కట్కూరి యాదగిరి మాదిగ, ఐలోని యాదగిరి మాదిగ,గద్దం ఆనంద్ మాదిగ,మరియు వివిధ గ్రామాల నుండి ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు పాల్గొన్నారు.



## సోలార్ పవర్ ప్లాంట్‌ను సందర్శించిన సింగరేణి పాఠశాల విద్యార్థులు

**భూపాలపల్లి, నవంబర్ 9 (జనంసాక్షి) :** సింగరేణి పాఠశాలల సందర్శనలో భాగంగా సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ సింగరేణి కాలరీస్ హై స్కూల్, భూపాలపల్లి పర్యటనలో ఉన్నారు. 9, 10వ తరగతి విద్యార్థులకు భౌతిక శాస్త్రంలో విద్యుత్ శక్తి ఉత్పదనకు సంబంధించి ప్రత్యక్షంగా విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుట కై భూపాలపల్లి లోని 10 మెగా వాట్ సోలార్ పవర్ ప్లాంట్ కు విజ్ఞాన యాత్రకు తీసుకొని వెళ్లారు. భూపాలపల్లి పాఠశాల విద్యార్థులు తమకు ఈ యొక్క సోలార్ ప్లాంట్ సందర్శన ద్వారా సాంప్రదాయేతర విద్యుత్ వనరు గురించి, సౌర శక్తి విద్యుత్ ఉత్పత్తి గురించి ప్రత్యక్షంగా తెలుసుకోగలిగామని, అందుకు చొరవ తీసుకున్న సెక్రటరీ కి, కరస్పాండెంట్ కి, ఏరియా జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి కి, ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## తండ్రికి తల కొరివి పెట్టిన చిన్నారి బాలుడు

- కన్నీటి పర్యంతమైన గ్రామ ప్రజలు



**పాలకుర్తి నవంబర్ 09(జనంసాక్షి) :** మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న మండల కేంద్రానికి చెందిన కన్నెబోయిన రమేష్ శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు, తండ్రి రమేష్ మృతి చెందడంతో చిన్నారి బాలుడు కన్నెబోయిన నయాన్ తండ్రికి తలకొరివి తండ్రి రుణం తీర్చుకున్నాడు. ఈ హృదయ విధారక ఘటన చూసిన ప్రజలు గుండెలు అవిసెల కన్నీటి పర్యంతమయ్యారు, మృతుడి కుటుంబానికి ఆ పాఠశాల ఉపాధ్యాయులు అందించిన రూ. 10 వేల ఆర్థిక సహాయం ఎంఈఓ పోతుగంటి నరసయ్య చేతుల మీదుగా అందించారు. మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు, పరామర్శించిన వారిలో ప్రధానోపాధ్యాయులు చిదు రాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు తమ్మి మధు, దొంగల సోమయ్య, విజయ్ కుమార్, శ్రీనివాస్, మంజుల విజయేందర్, ఎన్. శ్రీనివాస్, ఉన్నారు, మృతుడికి భార్య అనిత, కుమారుడు నయాన్, కుమార్తె బాన్సి, ఉన్నారు, మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని గ్రామస్తులు కుటుంబ సభ్యులు కోరారు,

## వారి ధాన్యం కొనుగోలు సెంటర్ ప్రారంభం



**గంగారం నవంబర్ 9 (జనం సాక్షి) :** మండలం కోమట్లగూడెం గ్రామపంచాయతీలో జీసిసి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మార్వో సత్యనారాయణ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులకు అన్ని మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన సెంటర్లలోని ధాన్యం అమ్ముకోవాలని తద్వారా ప్రతి కింటాకు 500 బోనస్ ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఇంచార్జ్ ఈసం ప్రవంతి, గుండగాని శ్రీను, ఈసం రామారావు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గంగారంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక



**గంగారం నవంబర్ 9 (జనం సాక్షి) :** గంగారం మండలం లో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి తీగల ప్రేమ్ సాగర్ మాదిగ సభ అధ్యక్షతన లో ముఖ్య అతిథిగా మహబూబాబాద్ జిల్లా ఇంచార్జి ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి జాతీయ నాయకుడు గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ మండల కమిటీని ప్రకటించారు. ఈ కార్యక్రమం లో మెంతిని వెంకన్న.యాకయ్య.పేరిక రామస్వామి లలయ్య.ప్రసాద్ కిరణ్.రామస్వామి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మీద పోలీసుల దుశ్చర్యకు ఖండన

**చెన్నారావుపేట, నవంబర్ 09 (జనం సాక్షి) :** మండల కేంద్రంలోని శనివారం రెండవ విడత దళిత బంధు సాధన సమితి నర్సంపేట డివిజన్ నాయకులు సాధు నర్సింగరావు, నర్మెట సాంబయ్య లు పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలోని రెండవ విడత దళిత బంధు లబ్దిదారుల తరఫున పోరాటం చేస్తూ,వారికి అండగా నిలిచిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్టును తీవ్రంగా దళిత బంధు కమిటీ తరపున ఖండిస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం దళితుల కోసం పోరాడే నాయకుల పట్ల ఇలా దుర్మార్గంగా వ్యవహరించడం సరికాదని,శాంతియుతంగా దళిత బంధు,లబ్ధిదారుల దరఖాస్తులు స్వీకరించడానికి వచ్చిన ఒక ఎమ్మెల్యేని ఇంతగా పోలీసుల ద్వారా నిర్బంధించి భయపెట్టే ప్రయత్నం చేయడం దుర్మార్గమని,కచ్చితంగా కౌశిక్ రెడ్డి కి రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి దళిత బంధు లబ్ధిదారులు అందరి పక్షాన అండగా ఉంటామని,దళితుల కోసం పోరాడే ఏ నాయకుడైన పార్టీలకు అతీతంగా కాపాడుకుంటామని వారు తెలిపారు.ప్రభుత్వం దళితుల అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే దళిత బంధు, రెండో విడత నిధులు విడుదల చేయండి తప్పు కప్పింపు చర్యలు పక్కకు పెట్టి ఇప్పటికైనా రెండవ విడత దళిత బంధు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే

**మంగపేట నవంబర్ 09(జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సామాజిక,ఆర్థిక, రాజకీయ, విద్యా కులగణన సర్వేలో మండల విద్యాశాఖ నుంచి 70 మంది ఉపాధ్యాయుల సేవలను సర్వేలో ప్రభుత్వం వినియోగించుకుంటుంది అని మండల విద్యాశాఖ అధికారి పొదెం మేనక తెలిపారు. అందులో మండల పరిషత్ పాఠశాలలకు చెందిన 45 మంది, ట్రైబల్ వెల్ఫేర్ నుంచి 24 మంది,ఎంఆర్సి నుంచి ఒక్కరు పాల్గొంటుండగా ఇందులో 68 మంది ఎన్యూమరేటర్స్ గా ఇద్దరు ఉపాధ్యాయులు సూపర్వైజర్స్ గా పాల్గొంటున్నారు అని మేనక తెలిపారు.అలాగే మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న సర్వేలో వీరితో పాటు తహసీల్దార్,డిప్యూటీ తహసీల్దార్,ఎంపీడీవో, ఎంపీవో,ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు తమ సేవలను అందిస్తున్నారు.

## ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలి



**పరకాల నవంబర్ 9 (జనం సాక్షి):** భారత ఎన్నికల సంఘం ప్రత్యేక సంక్షిప్త ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ఎలక్ట్రోరల్ అధికారి ఆర్డిఓ కే నారాయణ తెలిపారు. జారీ చేసిన షెడ్యూల్ లో భాగంగా చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ తెలంగాణ అదేశానుసారం శని ఆది వారాలలో స్పెషల్ కాంపెన్ డే నిర్వహించారని తెలిపారు. బూత్ లెవల్ అధికారులు సంబంధిత పోలింగ్ కేంద్రములలో ముసాయిదా ఓటరు జాబిత, సంబంధిత ఫారములతో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో వుంటారని, ప్రతి పౌరుడు తమ ఓటరు నమోదును ఓటరు జాబితా పరిశీలించు కొనవచ్చిని, అభ్యంతరముల దరఖాస్తులు (ఫారం 6, 8, 7) స్వీకరించబడునని తెలిపారు. ఫారం 6: ప్రకారం వచ్చే జనవరి నాటికి (18) సంవత్సరములు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకొవాలని అన్నారు. ఫారం 8: ఓటరు జాబితాలో పేరు మరియు చిరునామా తదితర సవరణల చేసుకొనుటకు, శాసన సభా నియోజక వర్గములోని ఒక పోలింగ్ కేంద్రము నుండి మరియొక్క పోలింగ్ కేంద్రమునకు మరియు ఇతర శాసన సభా నియోజక వర్గమునకు మార్పిడి గురించి, ఫారం 7: చనిపోయినవారు, శాశ్వతంగా వెళ్ళిపోయినవారు, డూప్లికేట్ ఎంట్రీ లను తొలగించుటకు జరిగే కార్యక్రమాన్ని ఓటర్లు అందరూ వినియోగించుకోవాలని కోరారు.

## వయనాడులో ఇంటింటి ప్రచారంలో
### భీమదేవరపల్లి మండల శాఖ కాంగ్రెస్ నాయకులు

**భీమదేవరపల్లి నవంబర్ 09(జనం సాక్షి) :** కేరళలోని వయనాడు ఉప ఎన్నికల ప్రచారం కోసం భీమదేవరపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచన మేరకు తరలి వెళ్లారు. వయనాడులో ప్రియాంక గాంధీ పోటీ చేస్తున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ కొలుగూరి రాజు, కాంగ్రెస్ నాయకులు ఆదారి రవీందర్, మాదుగుల హెజ్రా,తఖిల్ పాషా, గజ్జల సురేష్, మడిపల్లె సదానందం, మీసం మహేష్,నరేందర్, కిషోర్, శ్రావణ్, గుడికందుల రాజు, హరికృష్ణ, ప్రకాష్, శారద, స్వప్న, మంజుల, పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో కస్తూర్బా విద్యార్థులకు శానిటరీ ప్యాడ్స్ పంపిణీ



**పర్వతగిరి: నవంబర్ 09 (జనం సాక్షి)** పర్వతగిరి మండల కేంద్రం లోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం విద్యార్థి నులకు లయన్స్ క్లబ్ హన్మకొండ ట్రై సిటి క్లబ్ ఆద్వర్యం లో శానిటరీ ప్యాడ్స్ మరియు బీపి ఆపరేటర్, థర్మల్ స్క్రీనర్, వేయింగ్ మిషన్ ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లయన్స్ క్లబ్ హన్మకొండ ట్రై సిటి క్లబ్ జిల్లా పీఆర్ఓ కటంగోరు రాంగోపాల్ రెడ్డి, జోనల్ చైర్మన్ గుండా వాసుదేవ్, పెట్లోజు సురేష్ బాబు ట్రై సిటి క్లబ్ ప్రెసిడెంట్ (రోళ్ళకల్ ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ ఎం ) పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడ పిల్లలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని అన్నారు. విద్యార్థినులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఎలాంటి సమస్యను అయిన మనసులో దాచుకోకుండా తమ టీచర్ల తో పంచుకోవాలని అన్నారు. విద్యార్థు లందరూ కష్టపడి చదివి జీవితం లో ఉన్నత స్థాయిల్లో స్థిరపడాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సీఆర్టి లు (ఎం ఆర్ సి ) స్టాఫ్ గారె జయరాజ్, విద్యార్థినులు పాల్గొన్నారు.

## నర్సంపేట కోర్టులలో న్యాయమూర్తులను నియమించాలి



**నర్సంపేట నవంబర్ 9 (జనం సాక్షి)** నర్సంపేట కోర్టులలో ప్రస్తుతం రెగ్యులర్ ఆఫీసర్ లేక కక్షిదారులు, వారి కేసుల సత్వర పరిస్కారము చాలా ఇబ్బంది పడుతున్నారని కాబట్టి నర్సం పేట లో ప్రస్తుతం ఉన్న మూడు కోర్టు లకు రెగ్యులర్ న్యాయమూర్తులను నియమించాలని నర్సంపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండ సర్క్యూట్ గెస్ట్ హౌస్ లో న్యాయ మూర్తులను కలిసి పుష్ప గుచ్చము తొహై కోర్టు న్యాయమూర్తులు గౌరవ జస్టిస్ సృజయ్ పాల్, మౌషమి బట్టాచార్య లకు వినతి పత్రం అందజేయడం జరిగింది, తక్షణమే మా నర్సంపేట కోర్ట్ కీ రెగ్యులర్ ఆఫీసర్ లను నియమించడం కోసం కృషి చేస్తామని న్యాయమూర్తులు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది అంబటి శ్రీనివాస్ , బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుట్టపాక రవి, కార్యదర్శి సిలువేరు కిరణ్ కుమార్, మోటూరి రవి, అంబటి రాజ్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజిపి బండిశివ, దాస్యంరంగనాథస్వామి, పండుగ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# సమగ్ర సర్వేను పరిశీలించిన ఎంపీడీవో శంకర్ నాయక్



**పర్వతగిరి నవంబర్ 09: (జనం సాక్షి)**పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుం బ సర్వేను ఎంపీడీవో శంకర్ నాయక్, ఎంపీ ఓ పాక శ్రీనివాస్ పరిశీలించా రు. ఈ సందర్భంగా సర్వే నిర్వహి స్తు న్న ఎన్యూమరేటర్లకు తగు సూచ నలు చేశారు. అనంతరం ఎంపీడీవో శంక ర్ నాయక్ మాట్లాడుతూ మండ లంలో సుమారుగా 16 వేల ఇండ్లు ఉండగా 93 మంది ఎన్యూమరెటర్లు, 12 మంది సూపర్వైజర్లు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమంలో పనిచేస్తున్నారాన్నారు. రోజుకు 10 ఇండ్ల చొప్పున సర్వే చేపట్టి 15 రోజుల్లో పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మాధవుడు, జి పి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌కు 15 నిఘా నేత్రాల వితరణ



**గణపురం,నవంబర్09 ( జనం సాక్షి):**గణపురం పోలీ స్ స్టేషన్ కు కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ ఆలయ ధర్మకర్త గణపురం వాస్తవ్యులు వ్యాపార రీత్యా హైదరాబాద్ లో ఉంటున్న అట్లూరి పావన రాజ్యలక్ష్మి, వెంకటలక్ష్మి నరసింహారావు దంపతులు రూ.40 వేల తో సీసీ కెమెరాలను స్థానిక ఎస్ఐ రేఖ అశోక్ కు అందజేశారు.అదేవిధంగా కోట గుళ్ళు ఆలయం కోసం రూ.8 వేల తో మూడు సీసీ కెమెరాలను ఆలయ కమిటీకి అందజేశారు. గణపురం గ్రామానికి 18 సీసీ కెమెరాలను అందజేసిన పావన రాజ్యలక్ష్మి, వెంకటలక్ష్మి నరసింహారావు దంపతులకు గ్రామస్థుల ప్రక్షాళన కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

### పరకాల ఎమ్మెల్యే రేవూరి



**పరకాల రూరల్ నవం బర్ 9 (జనం సాక్షి):**-రై తులు దళారులను నమ్మి మోసపోవద్దని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతు ల ధాన్యానికి మద్దతు ధర లభిస్తుందని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు .పరకాల మండలం వెల్లంపల్లి గ్రామంలో ఓ డి సి ఎం ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం పరకాల శాసనస భ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభిం చారు.ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించి మోసపో వద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు .రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.ఏ గ్రేడ్‌కు రూ. 2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకా రం 17% తేమ ఉండాలి అని అన్నారు.నిబంధనల మేరకు తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలి ంచాలని, లారీలలో మిల్లుల కు తరలించిన ధాన్యాన్నిఅన్లోడ్ చేసే దగ్గర జాప్యం జరగకుండా చూడాలనీ సూచించారు.కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే సన్నధాన్యానికి బోనస్ లభిస్తుందన్నారు. రైస్ మిల్లులో విక్రయాలకు బోనస్ వర్తించదని ప్రతి ఒక్క రైతుకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని సూచించ ారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలికసదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రవాణ, హమాలీలు, గోనె సంచుల కొరత రాకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజి రెడ్డి ,పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి ,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రిజర్వాయర్‌ను నిర్మించాలి

### సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్



**బచ్చన్నపేట నవంబరు 9 ( జనం సాక్షి)**బచ్చన్నపేట మండలంలోని సాల్వాపూర్. మన్సాన్పల్లి గ్రామాలను అనుకొని రిజర్వాయర్ ను నిర్మించి రైతులను ఆదుకోవాలని సిపిఎం బచ్చన్నపేట మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన మండల కమిటీ సమావేశానికి బండ కింది నారాయణ అధ్యక్షత వహించగా బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ బచ్చన్నపేట మండలం సముద్రానికి అత్యంత ఎత్తైన ప్రదేశంగా ఉండడంవల్ల సాగు త్రాగునీరుకు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మండలంలో రిజర్వాయర్ లేక మండల ప్రజలు బోరు బావుల కింద పంటలు వేసుకుంటూ జీవనం గడుపు తున్నారని అన్నారు. అందుకనే రిజర్వాయర్ నిర్మించాలని తెలిపారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో రాత్రివేళ డ్యూటీ డాక్టర్ లేక రోగులు ఇబ్బంది పడుతున్నారని గోపాల్ నగర్ లో పేద ప్రజలు వేసుకున్న టువంటి గుడిసెలకు పట్టాలివ్వాలని గంగాపురం. నాగిరెడ్డిపల్లి. మనసనపల్లి. సాల్వాపూర్ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని మండల కేంద్రంలో జూనియర్ కాలేజీ డిగ్రీ కళాశాల నిర్మించాలని నూతన మండల కమిటీలో తీర్మానం చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తీర్మానాలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మినలాపురం ఎల్లయ్య. రావుల రవీందర్ రెడ్డి. ఇంజ ఎల్లయ్య. బైరగుని బలరాములు. అన్న బోయిన గొల్ల కొండ ఈదమ్మ. లక్ష్మి. కల్పన. తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాలను పరిశీలించిన తహసిల్దార్

**జనం సాక్షి నవంబర్ 8- గోవిందరావుపేట** స్పెషల్ క్యాంపియన్ డే లో భాగంగా శనివారం మండలంలోని పలు ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాలను తాహసిల్దార్ సృజన్ కుమార్ పరిశీలించారు. ముందుగా పసర గ్రామంలోని 69 నుండి 75 పోలింగ్ బూత్ వరకు బూతు లెవల్ అధికారుల పనితీరును చూశారు. ఈ సందర్భంగా బూత్ లెవెల్ అధికారులకు పలు సలహాలు సూచనలు చేసిన సృజన్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అధికారి ఆదేశా నుసారం 01/01/ 2025 నాటికి సంవత్సరాలు నిండిన యువతి యువకులందరూ ఓటరు నమోదు చేసుకోవాలని స్పెషల్ క్యాంప్ డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం కూడా ఈ నమోదు కేంద్రాలు పనిచేస్తాయని యువతి యువకులు తప్పనిసరిగా తమ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. బూతు లెవల్ అధికారులు కూడా యువతి యువకులను ఓటరుగా నమోదు చేసుకోని వారిని గుర్తించి ఓటరుగా నమోదు చేయించేందుకు కృషి చేయాలని అన్నారు. యువతీ యువకుల తల్లిదండ్రులు మిత్రులు ఒక బాధ్యతగా వారిని ఓటరు నమోదు చేసేందుకు తోడ్పాటు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రాజేందర్ మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా స్వామివారి వార కళ్యాణం



**స్టేషన్ ఘన్పూర్, నవంబర్ 09 , ( జనం సాక్షి ) :** చిల్పూర్ మండల కేంద్రములోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానములో శనివారం రోజున శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి వారి వార కళ్యాణము, పంచసుక్త హెూమము అర్చకులు వేదమ ంత్రో చరణలతో అంగరంగ వైభవంగా నిర్వహిం చారు.కార్తీక మాసము కావడంతో వివిధ గ్రామాల నుండి పట్టణాల నుండి భక్తులు కళ్యాణాన్ని కన్నుల పండుగగా తిలకిం చారు.భక్తులు స్వామి వారినిదర్శి ంచుకొని తీర్థప్రసాదా లు తీసుకున్నారు. శ్రీ స్వామి వారి కళ్యాణానంతరము అన్న ప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో లక్ష్మీ ప్రసన్న, దేవస్థానం జూనియర్ అసిస్టెంట్ కె మోహన్, ప్రధాన అర్చకులు బ్రాహ్మణపెల్లి రవీం దర్ శర్మ,అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు ,కృష్ణమాచార్యులు ,ఆలయసి బ్బందివీరన్న ,విశాల్,గాదె కృష్ణ, మహేష్, అన్న ప్రసాద దాతలు వెలిశాల గ్రామ వాస్తవ్యులు చెరుకు చైతన్య – శ్రావ్య ,హైదరాబాద్ వాస్తవ్యులు హనుమంత రావు – గీత, వివిధ గ్రామాలనుండిభక్తులుతదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సూచనల ప్రకారం సమాచారాన్ని సేకరించాలి

## స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని అర్హులు వినియోగించుకోవాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ బ్యూరో, నవంబర్ 09 (జనం సాక్షి):** కురవి మండలం అయ్యగారి పల్లి గ్రామంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కురవి మండల కేంద్రం లో ఇంటింటి కుటుంబ సర్వే, స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ అద్వైత కుమార్ సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. సర్వే చేసే ఎన్యుమినేటర్స్ ప్రభుత్వం సూచించిన నమూనా ప్రకారం ఖచ్చితమైన సమాచారం సేకరించాలని, విధులలో ఎలాంటి అలసత్వం వహించకుండా సర్వే నిర్వహించాలన్నారు. జిల్లావ్యాప్తంగా 4, మున్సిపల్ పరిధిలు ,18 మండలాలు సర్వే కోసం (1884) మంది ఎన్యుమినేటర్స్, (186) మంది సూపర్వైజర్లు, (18) మండలాలకు జిల్లాస్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించి పారదర్శకంగా, వేగంగా, ప్రభుత్వ సూచనల ప్రకారం సర్వేను నిర్వహించుటకు పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామన్నారు. గత మూడు రోజులుగా హౌసింగ్ స్టిక్కరింగ్ పూర్తి చేశామని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా చర్యలు తీసుకొని రోజువారి నివేదికలు తెప్పించడం జరుగుతుందని అన్నారు, సర్వే చేసిన రికార్డులను అత్యంత జాగ్రత్తగాభద్రపరచడం జరుగుతుంద`న్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు జిల్లాలో స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, మార్పులు చేర్పులు తదితర అంశాల కోసం అన్నిపోలింగ్ కేంద్రాలలో బూతులు అధికారులు సిద్ధంగా ఉంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కురవి ప్రత్యేక అధికారి బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, తహసిల్దార్ సునీల్ రెడ్డి, ఎంపీడీవో వీరబాబు తదితరులు ఉన్నారు.

# తప్పిపోయిన బాలికను తల్లిదండ్రులకు అప్పగింత

## ఎస్సై తాజుద్దీన్

## గంటలో మిస్సింగ్ కేస్ చేదించిన పోలీసులు



**ఏటూరునాగారం,నవంబర్09 (జనంసాక్షి).** తాగిన మైకంలో తల్లిదండ్రులు గొడవ పెట్టుకుంటుండగా మధ్యలో వెళ్లిన ఏడేళ్ల కూతురిని తల్లిదండ్రులు కొట్టడానికి వెళ్లడంతో భయంతో పారిపోయిన పాప దారితప్పిన ఘటన ఏటూరునాగారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. వివరాలిలా.. మంగపేట మండలం తిమ్మంపేట గ్రామపంచాయతీ పరిధిలోని ప్రాజెక్టు నగర్ కాలనీకి చెందిన వట్టం సురేష్ (35), వట్టం లక్ష్మి(30) భార్యాభర్తలిద్దరూ కూలి పనులు చేసుకుంటూ జీవనం గడిపేవారు. అయితే గురువారం రోజున కూలీ పనుల నిమిత్తం ఏటూరునాగారం గ్రామ సమీపంలో కూలి పనులకు వచ్చి సాయంత్రం సమయంలో మద్యం మత్తులో భార్యాభర్తలిద్దరూ గొడవపడ్డారు. తల్లితండ్రులు గొడవ పడుతుండడంతో ఆపడానికి కూతురు(7 సంవత్సరాల పాప) వట్టం దేవి మధ్యలోకి వెళ్ళగా తాగిన మైకంలో కోపంతో తల్లిదండ్రులు ఇద్దరు కూతురు వట్టం దేవిని కొట్టడానికి వెళ్లారు. భయానికి గురైన పాప అక్కడి నుండి పారిపోయి గోదావరి కరకట్ట వెంట దిక్కు తోచని స్థితిలో వెళుతుండగా ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన కుమ్మరి మల్లేష్ రావు అనే వ్యక్తి చేరదీసి పాపను తన ఇంటి వద్ద ఉంచాడు. మరునాడు పాప తల్లిదండ్రులు ఎంత వెతికినా దొరకకపోవడంతో శుక్రవారం సాయంత్రం పాప తల్లిదండ్రులు స్థానిక పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్ రెండు బృందాలుగా కేటాయించి గాలింపు చర్యలు చేపట్టారు. కాగా పాప తప్పిపోయిన ప్రాంతం నుండి నిఘా నేత్రాల ఫుటేజ్ ల ద్వారా గంట వ్యవధిలోనే పాపను పట్టుకున్నారు. అనంతరం ఐసిడిఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి తప్పిపోయిన పాపను తల్లిదండ్రులకు అప్పచెప్పారు. ఈ సందర్భంగా పాప తల్లిదండ్రులు సిఐ, ఎస్సై లకు కృతజ్ఞతలు తెలిపారు.

# 50 వేల విరాళం అందజేసిన రాపోలు మధుసూదన్ రెడ్డి

స్టేషన్ ఘన్పూర్, నవంబర్ 09 , ( జనం సాక్షి ) : మండలంలోని తాటికొండ గ్రామములో గత మూడు రోజుల నుండి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యం లో నిర్వహించే శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమానికి తాటికొండ వాస్తవ్యులు మాజీ రైతు కోఆర్డినేటర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకు డు రాపోలు మధుసూదన్ రెడ్డి హాజరై పెద్దమ్మతల్లిని దర్శించుకుని 50వేల రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డిని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు, కుల పెద్దలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరిన శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి,నవంబర్ 09(జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీని విడి కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి. ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్ సమక్షంలో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డిని గులాబీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జెడ్పీటీసి రంగు కుమార్,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునావత్ నర్సింహనాయక్, మాజీ వైస్ ఎంపీపీ యాకనారయణ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాయపర్తి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు,ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి సురెందర్ నాయక్ రాథోడ్,ఎలామంచి శ్రీనివాస్ రెడ్డి,మధుకర్ రెడ్డి,స్థానిక నాయకులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఇంటింటికి సమగ్ర సర్వేను పరిశీలించిన ఎంపీడీవో శంకర్ నాయక్



**పర్వతగిరి నవంబర్ 09: (జనం సాక్షి)** పర్వతగిరి గ్రామంలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఎంపీడీవో శంకర్ నాయక్, ఎంపీ ఓ పాక శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే నిర్వహిస్తున్న ఎన్యూమరేటర్లకు తగు సూచనలు చేశారు. అనంతరం ఎంపీడీవో శంకర్ నాయక్ మాట్లాడుతూ మండలంలో సుమారుగా 16 వేల ఇండ్లు ఉండగా 93 మంది ఎన్యూమరెటర్లు, 12 మంది సూపర్వైజర్లు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమంలో పనిచేస్తున్నారాన్నారు. రోజుకు 10 ఇండ్ల చొప్పున సర్వే చేపట్టి 15 రోజుల్లో పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్ నాయక్. ఎం పీ ఓ . శ్రీనివాస్ కార్యదర్శులు రఘు దయాకర్ కారోబార్ జిపి సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది ఇస్లావత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా 15 వ ఏబిఎస్ ఎఫ్ ఆవిర్భవ వేడుకలు



**నర్సంపేట నవంబర్ 9 ( జనం సాక్షి)** నర్సంపేట పట్టణ పరిధిలో భద్రకాళి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఏబిఎస్ఎఫ్, 15వ ఆవిర్భావ వేడుకలు పునఃస్కరించుకొని ఏ బి ఎస్ ఎఫ్ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేశారు ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ మాట్లాడుతూ. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నవంబర్ 9 న మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంతో స్థాపించిన ఏబిఎస్ఎఫ్ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ వసతి గృహాల సమస్యలపై నిరంతరం ఉద్యమాలు నిర్వహించి ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ కళాశాల హాస్టల్ ఏర్పాటుకు ఏ బి ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష చేయగా అప్పటి ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ గార్లు స్పందించి వరంగల్ జిల్లావ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ, బిసి సంక్షేమ కళాశాల వసతులు ఏర్పాటుకు కృషి చేశారు. అన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలు పట్ల అనేక ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించి విద్యార్థుల సమస్యలకు పరిష్కరించి విధంగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి మరియు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి విద్యార్థుల సమస్యలు పరిష్కరించే విధంగా పనిచేసే సంఘం ఏ బి ఎస్ ఎఫ్ అని అన్నారు... కావున విద్యార్థులు మహాత్మ జ్యోతిరావు పూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ బి ఎస్ ఎఫ్ డివిజన్ నాయకులు ప్రశాంత్ శ్రీకాంత్ ప్రసాద్ రఘు శ్రీధర్ మురళి రమేష్ రవీందర్ కృష్ణ శ్రీనివాస్ కావ్య శ్రీ అనిత భాగ్యశ్రీ స్వప్న సరిత మమత తదితరులు పాల్గొన్నారు.

# రాంనగర్ కాలనీలో కార్డెన్ అండ్ సెర్చ్

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



**చిట్యాల నవంబర్ 9 (జనంసాక్షి)** మండల కేంద్రంలోని రాంనగర్ కాలనీలో ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా 15 ఇళ్ళను తనిఖీ చేసి 30 ద్విచక్ర వాహనాల పత్రాలను పరిశీలించి, ఐదు నంబర్ ప్లేట్లు లేని వాహనాలను సీజ్ చేశారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలపై చలానాలు విధించారు. అనంతరం ఈ ఎస్సై శ్రావణ్ కుమార్ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా అపరిచితులు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా 8712658124 కాల్ చేయాలి. వ్యసనాలైన గంజాయి ,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, సరైన ధ్రువపత్రాలు ఉంటేనే వాహనం నడపాలి. మద్యం సేవించి వాహనాలు నడపడాలని నడపరాదని అన్నారు అలాగే గ్రామంలో సీసీటీవీ ఆవశ్యకతను వివరించి, కమ్యూనిటీ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని రామ్ నగర్ కాలనీ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సెకండ్ ఎస్సై శాఖాహాన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా ప్రతిష్టాపన

## హనుమాన్ గుడివద్దనే భారీ విగ్రహం



ఏటూరునాగారం,నవంబర్ 09(జనంసాక్షి) .శ్రీఅభయాంజనేయస్వామి విగ్రహాన్ని ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా ప్రతిష్టాపన చేసేందుకు గ్రామస్తులు, ప్రజలు, రామభక్తులు, ఆంజనేయభక్తులు, అయ్యప్పభక్తులు, భవాని మాలధారులు అభీష్టం మేరకు నిర్ణయం తీసుకున్నట్లు సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, సీతారామచం ద్రస్వామి ఆలయ చైర్మన్ అలువాల శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వై జంక్షన్ వద్ద నిర్మించాలని హనుమాన్ విగ్ర హాన్ని నిర్మించాలని గత నాలుగు ఏళ్ల క్రితం తీసుకున్న నిర్ణయం అనివార్య కారణాల వల్ల ఆలస్యం అయ్యింది. వైజంక్షన్‌లో ఉన్న అమరవీరుల విగ్రహాలను గౌరవిస్తూ భక్తిభావంతో హనుమాన్ విగ్రహాన్ని ప్రతిష్టించాలని ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. గ్రామ పెద్ద అయిన కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని అనుకున్నామన్నారు. అయితే కొంత మంది ఆదివాసీ నాయకులు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో దానిని క్రాస్‌రోడ్డులోని హనుమాన్ గుడివద్ద నిర్మించి ప్రతిష్టించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అనవసరమైన ప్రకటనలు చేసి హిందువుల మనోభావాలను దెబ్బతియ్యవద్దని, రెచ్చగొట్టె ప్రకటనలు చేయరాదని కోరుతున్నాము. ఇప్పటి వరకు గిరిజనులు, గిరిజనేతరులు అన్నదమ్ములు లాగానే ఉన్నామని, ఇతర ప్రాంతాలకు చెందిన వారు కావాలని రెండు వర్గాల మధ్య చిచ్చుపెడుతున్నా రన్నారు. కాబట్టి క్రాస్‌రోడ్డులోని వద్ద నిర్మించతలపెట్టిన హనుమాన్ విగ్రహానికి అన్ని వర్గాల ప్రజల సహకరించి ప్రతిష్టాపన విజయవంతం అయ్యేలా చూడాలని కోరుతున్నాము.

## భూక్యా రమేష్‌ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



రాయపర్తి,నవంబర్ 9(జనంసాక్షి): మండలంలో పానిష్ తండా గ్రామ ంలోని కొత్త తండాకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా రమేష్ అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్లో చికిత్స తీసుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా శనివారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించి,యోగక్షేమాలు అడిగి తెలుసుకుని,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షుడు పరమేష్,నాయకులు,చెంద్రు,మోహన్,బాధ్య పాల్గొన్నారు.

## కుల గణన సర్వేకు సహకరించాలి



నడికూడ నవంబర్ 9 (జనం సాక్షి):- నడికూడ గ్రామం లో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదే శానుసారం గొల్ల పల్లి లో సామా జిక, ఆర్థిక, విద్య ఉపాధి ,రాజకీయ మరియు కుల సర్వేను నడికూడ మండల ప్రధాన కార్య దర్శి డాక్టర్ కుడ్ల మలహాల్ రావు ఆధ్వర్యంలో సర్వే అధికారి నీరటి రాములు 66వ బ్లాకులో గొల్లపల్లిలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నడికుడ గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్ల నవీన్ ముదిరాజ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అప్పం కుమారస్వామి, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి జీల శ్రీనివాస్, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు జీల కుమారస్వామి, రావుల సురేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు అందరు సహకరించి విజయవంతం చేయాలని సూచించారు.

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ బ్యూరో, నవంబర్09,జనంసాక్షి,, జిల్లా కేంద్రంలోని కేదార్ జిన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, ఎమ్మెల్యే రామారావు పటేల్ లు పరిశీలించారు. పత్తికి గల మద్దతు ధర, రైతులకు గల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పత్తి లో తేమ శాతం ను పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు .ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అంజు కుమార్ రెడ్డి, రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్, భూమయ్య, మాజీ మండల అధ్యక్షులు సత్య నారాయణ గౌడ్, నాయకులు మెడిసెమ్మ రాజు, సామ రాజేశ్వర్ రెడ్డి, హరి నాయక్, సాధం అరవింద్, పట్టణ కౌన్సిలర్లు, జిల్లా మండలాల బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలంటూ అంకెల గారడీ

### జి ఎస్ పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి



నూగూర్ వెంకటాపురం నవంబర్ 9(జనం సాక్షి ):- వెంకటాపురం మండలం కొమురం భీం కాలనీ గ్రామంలో గొండ్వాన సంక్షేమ పరిషత్ కార్యకర్తల సమావేశం తాటి రాజేష్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి పాల్గొని మాట్లాడుతూ.కులగనన పేరుతో మైదాన ప్రాంతాల నుండి వలస వచ్చిన గిరిజనేతరులకు హక్కు కల్పించే విధంగా ఉందని సాయి ఆరోపించారు. 5వషెడ్యూల్ ప్రాంత ఆదివాసులను ఆరు గ్యారెంటీల పేరుతో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని,ఏజెన్సీ ప్రాంతంలో 1/70,పిసా,చట్టాలకు విరుద్ధంగా వలస గిరిజనేతరులకు ఎలా హక్కు కల్పిస్తారని ఆయన ప్రశ్నించారు.ఏజెన్సీ ప్రాంతంలోకి 1970 తర్వాత వలస వచ్చిన గిరిజనేతరులకు కులగణన వర్తించదని ఆయన అన్నారు.గిరిజనేతరులు ఏజెన్సీలోకి వచ్చి చట్టాన్ని ఉల్లంఘిస్తుంటే అధికారులు కూడా దిక్కు చూస్తున్నారు తప్ప ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఏజెన్సీ ప్రాంతంలో ఇందిరమ్మ ఇండ్లు స్థానిక నిరుపేద ఆదివాసీలకే కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పార్టీ కార్యకర్తలకు కేటాయించారని ఆయన ఆరోపించారు. ఇందిరమ్మ ఇండ్లు ఏజెన్సీ చట్టంమైన పిసా గ్రామసభ తీర్మానంతో ఆదివాసులకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో తాటి భీమయ్య, తాటి మనోజ్ ,సంతోష్ మడకం భీమయ్య,తాటి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

# ఖబర్దార్ బిఆర్ఎస్ ద్రోహుల్లారా

### నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆడే గజేందర్



నెరడిగొండ నవంబర్9(జనంసాక్షి):కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం బోథ్ ఎమ్మెల్యే మానుకోవాలని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు.శనివారం రోజున భారీ ర్యాలీతో మండల నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీ చించిన ఘటనకు నిరసనగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దిష్టిబొమ్మను క్యాంప్ కార్యాలయం నుంచి ఊరేగించి అంబేద్కర్ చౌరస్తా దగ్గర ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఫ్లెక్సీలు చింపడం రౌడీయిజమేనని, గతంలో ఫ్లెక్సీ రాజకీయాలు లేవని ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత అహంకారంతో తన ఫ్లెక్సీలే తప్ప ఇతర ఫ్లెక్సీలు ఉండకూడదన్న ఉద్దేశంతో ఫ్లెక్సీలు చింపడం జరిగిం దని,కాంగ్రెస్ చేస్తున్న రాష్ట్ర అభివృద్ధిని చూడలేక ఓర్వలేక ప్రజలను రెచ్చగొటే ప్రయత్నం చేయడం సరికాదన్నారు.నిత్యం కార్యకర్తలకు అండగా ఉంటూ వాళ్ళ కష్టసుఖాల్లో పాల్గొంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆడే వసంత్ రావు బ్లాక్ అధ్యక్షులు అల్లూరి ప్రాపుల్ చందర్ రెడ్డి నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి వకీల్ నాయుడు రవి కపిల్ దేవ్ ఇషా కొద్దిన్ చంద్రశేఖర్ యూత్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్జీఎఫ్ 62 వ రాష్ట్ర సాఫ్ట్బాల్ పోటీలు ప్రారంభం



బెల్లంపల్లి, నవంబర్ 9, (జనంసాక్షి )స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలోని బాల గంగాధర్ తిలక్ క్రీడా మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో లో శనివారం ఏర్పాటు చేసిన 62 వ బాల, బాలికల సాఫ్ట్ బాల్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలుపు ఓటములను క్రీడాకారులు స్ఫూర్తిగా తీసుకొని గెలుపు కోసం పోరాడాలన్నారు. క్రీడలు క్రమశిక్షణతో పాటు పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా సెక్రెటరీ పోటీల ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొంకూరు బాబురావు మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణం క్రీడాకారులకు నిలయమన్నారు.రాష్ట్రంలోని పది ఉమ్మడి జిల్లాల నుంచి 360 మంది క్రీడాకారులు హాజరయ్యారన్నారు. కాగా ప్రారంభ మ్యాచ్ ఆదిలాబాద్– రంగారెడ్డి బాలురు, హైదరాబాద్– నిజామాబాద్ బాలికల జట్లు తలపడ్డాయి. ఈ పోటీలు రెండు రోజులపాటు జరుగుతాయి అన్నారు. కార్యక్రమంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎన్ దేవయ్య, ఈ పోటీల ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు రామ్మోహన్, బండి రవి, ఎండి యాకూబ్, గాజుల శ్రీనివాస్, స్వామి, సంతోష్ శ్రీనివాస్ రెడ్డి, ఎండీ చాంద్ పాషా, ఎస్ కె రాజ్ మహ్మద్ , కోచ్ యాదగిరి గేమ్స్ సెలక్షన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## సమగ్ర సర్వే పరిశీలించిన చైర్ పర్సన్



బెల్లంపల్లి, నవంబర్ 9, (జనంసాక్షి ) బెల్లంపల్లి పట్టణంలోని పదవ వార్డులో చేపట్టిన సమగ్ర ఆర్థిక, కుల గణన సర్వేను శనివారం బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేతా పరిశీలించారు. ఈసంద ర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టినటువంటి సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్య, ఉపాధి, కుల సమాచార సేకరణ సర్వేలో పాల్గొని వార్డుకు సంబంధించిన లబ్ధిదా రులు వారికి సంబంధించినటువంటి సమా చారాన్ని పూర్తిగా వివరించాలని అధికారు లకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో కౌన్సిలర్ కొక్కెర చంద్ర శేఖర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సూపర్వై జర్ రాజేశ్వరి, పదో వాడు ఆర్ పి కృష్ణవేణి, శ్రావణ్, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాలలో ఉన్న మౌలిక సమస్యలను తీర్చాలి



**స్టేషన్ ఘన్పూర్, నవంబర్ 09 , ( జనం సాక్షి ) :**ఘన్ పూర్ పట్టణంలో అండర్ డ్రైనేజీ నిర్మించాలని, గ్రామాలలో ఉన్న మౌలిక సమస్యలను తీర్చాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు అన్నారు. మండల కేంద్రంలో శనివారం సిపిఎం మండల కమిటీ సమావేశం పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సభ్యులు కత్తుల రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు హాజరై మాట్లాడుతూ జిల్లాలోనే రెండవ పట్టణంగా ఉన్న ఘన్పూర్ మండల కేంద్రంలో అండర్ డ్రైనేజీ నిర్మించా లని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో డ్రైనేజీ సరిగా లేదని 16 వార్డులో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని మురుగునీరు నిలువ ఉండటంవలన ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నా రన్నారు.డివిజన్ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే డిగ్రీ కళాశాల నిర్మాణాని చేపట్టాలన్నారు. గ్రామాలలో ప్రజాప్రతినిధులు లేక గ్రామాలన్నీ అస్తవ్యస్తంగా ఉన్నా యని అన్నారు. రేషన్ కార్డు లేని పేదలకు ప్రభుత్వం వెంటనే స్పందించి రేషన్ కార్డులు మంజూరు చేయాల ని, రుణమాఫీ కానీ రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని అన్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలందరినీ చైతన్యవంతం చేసి సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. మండల సమగ్ర అభివృద్ధి కొరకై సిపిఎం పార్టీ మండల మహాసభ ఈనెల 12వ తేదీన రంగరాయిగూడెం గ్రామంలో జరుగుతుందని ప్రజలు సహకరించి మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మునిగెల రమేష్, జిల్లా కమిటీ సభ్యులు కోడెపాక యాకయ్య, మండలకమిటీసభ్యులు సుదర్శన్,చిలుముల్ల భాస్కర్,అంజయ్య, దైద రాములమ్మ,మంద మహేందర్, పోలాసు పరమేష్ లు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే అధికారులకు సహకరించాలి- కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి, నవంబర్ 9,( జనం సాక్షి):**శనివారం భూపాలపల్లి మునిసిపల్ పరిధిలోని రెడ్డికాలనీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. ఎన్యుమరేటర్లు సర్వే నిర్వహిస్తున్న సరళిని పరిశీలించారు వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి కుటుంబం సర్వే అధికారులకు సహకరించి పూర్తి సమాచారాన్ని ఎన్యుమరేటర్లకు తెలియజేయాలని సూచించారు. ఈ సర్వే ద్వారా ప్రజల ఆర్థిక పరిస్థితులు, విద్యా, ఉపాధి అవకాశాలు, సామాజిక స్థితిగతులు మరియు కుల వివరాలు వంటి అంశాలను సమగ్రంగా సేకరించడం జరుతుందని అన్నారు. ఈ సర్వే ప్రక్రియతో ప్రభుత్వ విధానాలు , అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడం సాధ్యమవుతుందనీ పేర్కొన్నారు. అర్హులకు ప్రభుత్వ పథకాల లబ్ధికి సర్వే ఎంతగానే ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో మొదటి విడతగా హౌస్ లిస్టింగ్ ప్రక్రియ పూర్తి చేసి ఇళ్ల జాబితాను గుర్తించడం జరిగిందని హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించారని ఎన్యూమరేటర్లు ను, సూపర్ వైజర్లు ను, మండల నోడల్ అధికారులను అభినందించారు. తొలిరోజంతటి ఉత్సాహం తో సర్వే ప్రక్రియ ముగిసే వరకు విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతి 150 ఇండ్లను ఒక ఎన్యుమరేషన్ బ్లాకుగా ఏర్పాటు చేసి ఒక ఎన్యుమరేటర్ ను నియమించామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ ప్రత్యేక అధికారి సిద్ధార్థ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో పోటెత్తిన మల్లూరు క్షేత్రం

**మంగపేట నవంబర్ 09 (జనంసాక్షి)**
రెండవ యాదగిరిగుట్టగా సుప్రసిద్ధి చెందిన స్వయంభు క్షేత్రము మల్లూరు శ్రీ హేమాచలలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి శనివారం భక్తులు పెద్ద సంఖ్యలో రావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. వరంగల్, ఖమ్మం, హైద్రాబాద్, విజయవాడ వంటి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి భక్తులు స్వామి వారిని దర్శించుకున్న ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు.అనంతరం ఆలయం అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు, ఆశీర్వాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయాలు అర్చకులు కైంకర్యం రాఘవాచార్యులు, కారంపూడి పవన కుమారా చార్యులు, యేడునూతుల ఈశ్వరచంధ్ రామానుజన్, ఆలయ సిబ్బంది శేషు ,అజయ్, గణేష్, లక్ష్మీనారాయణ, పుల్లయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మండల అధ్యక్షులు శ్రీధర్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు

**మహదేవపూర్:నవంబర్ 9 (జనంసాక్షి)** బిజెపి మహాదేవపూర్ మండల అధ్యక్షులు ఆకుల శ్రీధర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టినారు.భారతదేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ 10 కోట్ల సభ్యత్వం చేపట్టాలని ఒక సంకల్పంతో గత నెల సెప్టెంబర్ 2న చేపట్టిన భారతీయ జనతా పార్టీ సభ్యత్వ మహాదేవ పూర్ బీజేపీ మండల అధ్యక్షులు ఆకుల శ్రీధర్ ఆధ్వర్యంలో మహాదేవపూర్ మండల కేంద్రంలోని బేగులూర్ గ్రామంలో పార్టీ నాయకులు. కార్యకర్తలతో కలిసి పార్టీ సిద్ధాంతాలు కలిగినటువంటి వ్యక్తులతో భారతీయ జనతా పార్టీ యొక్క అభివృద్ధి నచ్చిన వ్యక్తులతో సభ్యత్వం చేపివ్వడం జరిగిందన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.మోడీ అభివృద్ధి చూసి ఎంతోమంది యువత భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకోవడం జరుగుతుంది. అలాగే మోడీ అభివృద్ధి చూసియువత భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకుని మోడీ భారతీయ జనతా పార్టీకి కృషి చేయాలని వారు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కన్నెబోయిన ఐలయ్య.రాంశెట్టి మనోజ్.ఉదరి పూర్ణచందర్. చాగర్ల రవీందర్ లింగంపల్లి జోగేశ్వర్. కొక్కు రాజు బండుగుల సంతోష్. బీజేపీ నాయకులు. కార్యకర్తలు. పాల్గొన్నారు.



## పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే బిజెపి లక్ష్యం



నల్లబెల్లి నవంబర్ 09 (జనంసాక్షి): పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే బిజెపి లక్ష్యమని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. టిడిపి సీనియర్ నాయకుడు, మండల పార్టీ అధ్యక్షుడు వల్లే పర్వతాలు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు బొట్ల ప్రతాప్ లు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బొద్దిరెడ్డి ప్రతాపరెడ్డి అధ్యక్షతన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో శనివారం బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుంది అన్నారు. రాబోయే రోజుల్లో నర్సంపేట నియోజకవర్గంలో బిజెపి పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు బచ్చు వెంకటేశ్వరరావు, తడుక వినయ్ గౌడ్, జిల్లా నాయకులు ఏరుకొండ కరుణాకర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలి మాజీ ఎంపీపీ



**మహదేవపూర్ నవంబర్ 9 (జనంసాక్షి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల జన గణన కుటుంబ సర్వే కు మహదేవపూర్ మండల ప్రజలంతా సర్వేలో పాల్గొన్న అధికారులకు మీ యొక్క వివరాలు అందించి వారికి సహకరించాలని మాజీ ఎంపీపీ రాణిబాయి కోరినారు. శనివారం రోజున మహదేవపూర్ సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో పాల్గొన్న అధికారులు డిఎల్పిఓ మండల ప్రత్యేక అధికారి వీర బ్రహ్మయ్య.డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ సర్వే సిబ్బందితో కలిసి మాజీ ఎంపీపీ రాణిబాయి రామారావును ఇంటింటి సర్వేలో వారి కుటుంబ వివరాలను అడిగి సేకరించి నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో కుటుంబ సమగ్ర సర్వే చేపడుతున్న అధికారులకు ప్రజలంతా సహకరించి మీయొక్క వివరాలను తెలుపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ వీర బ్రహ్మయ్య.డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ. సూరారం గ్రామంలో సర్వే లో పాల్గొన్న అధికారులు ఎంపీ ఓ ప్రసాద్ పంచాయతీ కార్యదర్శులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు రాజోలు విద్యార్థిని ఎంపిక

**మహబూబాబాద్ బ్యూరో, నవంబర్ 09 (జనం సాక్షి):**17 సంవత్సరాల బాలబాలికల స్కూల్ గేమ్స్ రగ్బీ రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజోలు విద్యార్థిని హైమావతి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆళ్ల రవికుమార్ మరియు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కాశీనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల డోర్నకల్ లో జరిగిన జిల్లా స్థాయి సెలక్షన్స్ లో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికై ఈనెల 10, 11 వ తేదీలలో మల్కాజ్గిరిలో జరిగే పోటీల్లో పాల్గొంటుందన్నారు.ఈ సందర్భంగా విద్యార్థినికి పాఠశాల ఉపాధ్యాయుల బృందం వెంకట్ రెడ్డి ,దామోదర్, మోహన్, బీకు, సురేష్, రాజేశ్వరి, ప్రభాకర్, శ్రీదేవి తదితరులు అభినందనలు తెలిపారు.

## ఓటు లేని వారు ఓటు నమోదు చేసుకోవాలి



**నర్సంపేట నవంబర్ 9 (జనంసాక్షి)** వరంగల్ జిల్లా నర్సంపేట లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ప్రతి పోలింగ్ బూత్ లలో బూత్ లెవల్ అధికారులు అందుబాటులో ఉంటారని, 18 సంవత్సరాలు పూర్తి అయిన యువతి యువకులు ఓటు నమోదు చేయుటకు క్యాంపస్ అంబాసిడర్లను ఏర్పాటు చేసి అధిక శాతం ఓటరు నమోదు చేసుకొనుటకు ఫారం 6 అందుబాటులో ఉంటుందని ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని, ఆన్లైన్ ద్వారా నమో చేసుకోవడానికి %జశీవతీం.వఎఱ.స్త్రశీజ.ఱఅ% ద్వారా నమోదు చేసుకోవచ్చునని జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి శనివారం తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి తాసిల్దార్ రాజేష్ ఎంపీడీవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాకు హై కోర్ట్ న్యాయమూర్తి రాక

## పటిష్టమైన బందోబస్తూ ఏర్పాటు

### మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికిన జిల్లా ఎస్పీ డా. శబరిష్ ఐపిఎస్



**ములుగు ప్రతినిధి,నవంబర్ 09(జనంసాక్షి).** తెలంగాణ రాష్ట్ర న్యాయమూర్తి లక్ష్మీ నారాయణ అలిశెట్టి జయశంకర్ భూపాలపల్లి మరియు ములుగు జిల్లా పర్యటనలో భాగంగా ములుగు జిల్లాకు విచ్చేయగా జిల్లా ఎస్పీ డా శబరిష్ ఐపిఎస్ ఆదేశాల పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయగా ఎస్పీ గట్టమ్మ దేవాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు.అనంతరం హై కోర్ట్ న్యాయమూర్తి గట్టమ్మ తల్లి దర్శనం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ తరపున ములుగు డిఎస్పీ రవీందర్, సిఐ ములుగు శంకర్, ములుగు ఎస్ ఐ వెంకటేశ్వర్లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# హాకీ జాతీయ స్థాయి కి ఎంపికైన విద్యార్థి




**బయ్యారం,నవంబర్09(జనం సాక్షి)** :ఇటీవల సంగారెడ్డి జిల్లాలో జరిగిన 68వ ఎస్ జి ఎఫ్ తెలంగాణ రాష్ట్ర స్థాయి హాకీ టోర్నమెంట్ అండర్ 17 విభాగంలో మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట గ్రామానికి చెందిన పిల్లల ఉమేష్ హాకీ క్రీడ జాతీయ స్థాయికి ఎంపిక అయ్యాడు .ఈనెల నవంబర్ 22 నుంచి 27 తేదీలలో హరియాన రాష్ట్రంలో జరగబోయే జాతీయస్థాయి టోర్నమెంట్ లో పాల్గొనబోతున్న సందర్భంగా మైనార్టీ కళాశాల కళాశాల ప్రిన్సిపల్ ఎండి రహీమ్ హుస్సేన్ హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థి ఉమేష్ ను, పిఈడి రవీందర్ ను సత్కరించారు. చదువుతోపాటు క్రీడలలో కూడా రాణిస్తే భవిష్యత్తులో మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు...

## పలు కుటుంబాలను పరామర్శించిన దొమ్మటి సాంబయ్య



**నడికూడ నవంబర్ 9 (జనం సాక్షి):** –పరకాల మండలం నర్సక్కపల్లె గ్రామానికి చెందిన కొడెపాక సమ్మయ్య యాక్సిడెంట్లో రెండు కాళ్లు కోల్పోగా వారి కుటుంబాన్ని, మలకపేట గ్రామానికి జూపాక అనసూర్య ,పరకాల టౌన్ లో అనారోగ్యంతో చనిపోయిన మడికొండ జాన్ వెస్లీ, గీత క్లాత్ స్టోర్ నవీన్ తండ్రి పావుశెట్టి ఆగయ్య, పరకాల పసుపు వ్యాపారి నర్సిన రాజ్యలక్ష్మి, పరకాల మాధురి క్లాత్ స్టోర్ వీరేష్ భార్య యోల్లంకి శోభారాణి ,లా కాలేజ్ ప్రొఫెసర్ మొలుగూరి శ్రీనివాస్ భార్య శ్రీదేవి గారు 6రోజుల క్రితం మరణించగా వారి కుటుంబాలను శనివారం రోజున టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్, నడికుడ జెడ్ పి టి సి కొడపాక కరుణాకర్ ,కాంగ్రెస్ నాయకులు పర్నెం తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో గైర్హాజర్ ఉద్యోగుల అవగాహన సదస్సు



**భూపాలపల్లి, నవంబర్ 9, (జనం సాక్షి):** స్థానిక కేటీకే 6 ఇంక్లైన్ గని భూపాలపల్లి ఏరి యా లో గైరు హాజరు ఉద్యోగుల అవగాహన సదస్సు ను నిర్వహిం చడం జరిగింధి. ఈ సంవత్సరం కు అక్టోబర్ నెల వరకు 75 మస్టర్లు కన్నా తక్కువ హాజర్లు చేసిన ఉద్యోగులకు గైరు హాజరు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కౌన్సిలింగ్ కి 30 మంది ఉద్యోగులను పిలవగా 13 మంది హాజరయ్యారు. హాజరైన కార్మికుల యొక్క గైరు హాజరుకు గల కారణాలను తెలుసుకొని వారికి సరైన సలహాలు ,డ్యూటీ చేయకపోవడం వలన జరిగే నష్టాలను గురించి కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు వివరించారు. విధులకు తప్పనిసరిగా హాజరు అయ్యేలా వారిని ప్రొత్సహించాలని వారి కుటుంభ సభ్యులను కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ కె మారుతి, కేటికే–6 గని ఇంచార్జ్ మేనేజర్ జి నాగరాజు, పి శ్రావణ్ కుమార్ , అధికారులు, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వే ను పరిశీలించిన ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి



**వరంగల్ ఎంజీఎం నవంబర్ 9 (జనంసాక్షి):** ఎన్యూమరేటర్లు ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వేలో అన్ని వివరాలు సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం చే నియమితులైన ఉమ్మడి వరంగల్ జిల్లాల సర్వే ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి పేర్కొన్నారు.శనివారం వరంగల్ జిల్లా జిడబ్ల్యు ఎం సి పరిధిలోని 19వ డివిజన్ కాశిబుగ్గ శివాలయం ఎదురుగా గల వీధిలో నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే ప్రక్రియను ఆయనక్షేత్రస్థాయిలో పర్యటించి సర్వే లో ఎన్యూమరేటర్లు వివరాలు సేకరించే, ఫారంలలో నమోదు చేసే విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు గణకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ప్రథమంగా చేపట్టిన ఈ ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రతి ఒక్క కుటుంబం పాల్గొనే విధంగా ప్రతిరోజు ప్రజలను చైతన్యపరిచేలా విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ఏ ఇంటిని కూడా వదలకుండా పక్కద్బందీగా నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో జి డబ్ల్యు ఎం సి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీవాకడే, ఇంచార్జ్ అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఉప కమిషనర్ కృష్ణారెడ్డి, రెవెన్యూ ఆఫీసర్ శ్రీనివాస్, ఆర్ ఐ సోహెల్, ఎన్యూమరేటర్లు, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పటిష్ట చర్యలు

## ఎమ్మెల్యే రేవూరి



**పరకాల రూరల్ నంబర్ 9 (జనం సాక్షి):–** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యార్థుల సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు తీసుకుంటుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.పరకాల మండలం మల్లక్క పేట తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల %డ% కళాశాలను శనివారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవలే పాఠశాల అభివృద్ధికి 21 లక్షల 50 వేల రూపాయల నిధులు ప్రభుత్వం మంజూరు చేసి చేసింది. అయినా ఇంకా నిర్మాణ పనులు మొదలు కాకపోవడంతో అధికారులపై ఎమ్మెల్యే అగ్రహం వ్యక్తం చేశారు.వచ్చే నెలలో పాఠశాలను మళ్ళీ సందర్శిస్తానని ఆ లోపు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ హాస్టల్స్, గురుకుల పాఠశాలల్లో డైట్ చార్జీలను పెంపు చేసిందని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులకు బలవర్ధకమైన తెలిపారు.విద్యార్థుల సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు,మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన పౌష్టికాహారం,ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టామని తెలిపారు.అలాగే స్కూల్ పిల్లల్ని ఉచితంగా పర్యాటక ప్రదేశాలకు తీసుకెళ్ళేందుకు ఉద్దేశించిన తెలంగాణ దర్శిని కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన గుణాత్మక విద్యఅందుతుందని విద్యార్థులు సామర్థ్యాలను మెరుగుపరుచుకుని తద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పరకాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి ,నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ,కాంగ్రెస్ నాయకులు పర్ణం మల్లారెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన అదనపు కలెక్టర్



**మంగపేట నవంబర్ 09(జనంసాక్షి)** కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్న ఇంటి ంటి సమగ్ర కుటుంబ సర్వేను జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) యం.సంపత్ రావు పరిశీ లించారు .శనివారం ఆయన మండల ప్రత్యేక అధికారి తుల రవి, స్థానిక ఎంపీడీవో భద్రు నాయక్,ఎంపీఓ కిషోర్ లతో కలిసి మండలంలోని పలు గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ఎన్యూమరెటర్లు సర్వే చేస్తున్న పని తీరును పరిశీలించారు.సర్వేలో పాల్గొన్నటువంటి ఎన్యూమరెటర్లు ప్రజల నుండి ఎదురయ్యే ప్రశ్నలకు ఓపికతో సమాధానం చెప్పాలని ఆయన సూచించారు.సర్వేలో ఎటువంటి తప్పుడు సమాచారాన్ని నమోదు చేయకూడదని సూచించారు.

## కుల గణన సర్వేను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలి

మహదేవపూర్ నవంబర్ 9 (జనం సాక్షి). రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న కుటుంబ సమగ్ర సర్వే లో భాగంగా శనివారం రోజు ప్రత్యేక అధికారి ఎంపిఓ ప్రసాద్ సిబ్బందితో కలిసి సూరారం గ్రామంలో కుల జన గణన సర్వే నిర్వహించారు. కుటుంబ సమగ్ర చేపడుతున్న అధికారులకు ప్రజలంతా సహకరించి మీ యొక్క పూర్తి వివరాలను అధికారులకు తెలపాలని సూరారం మాజీ ఉపసర్పంచ్ చల్లరమేష్ రెడ్డి అన్నారు. ఈ సర్వేలో ప్రత్యేక అధికారి ప్రసాద్ మాజీ ఉపసర్పంచ్ రమేష్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి అంజలి. గ్రామప్రజలు ఉన్నారు.

## లక్ష దీపోత్సవం పనులు ప్రారంభం

**బెల్లంపల్లి, నవంబర్ 9, (జనంసాక్షి )** బెల్లంపల్లి పట్టణంలోని నెంబర్ 2 మైదానంలో శనివారం లక్ష దీపోత్సవం పనులను మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేతా ప్రారంభించారు. ఈనెల 11న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా లక్ష దీపోత్సవం కార్యక్రమం చేపట్టనున్నారు. ఈకార్యక్రమంలో భాగంగా నెంబర్ 2 మైదానంలో పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఆర్డీఓ హరికృష్ణ, ఏసీపీ రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ సూరిబాబు, నాయకులు దావ రమేష్, మునిమంద చిట్యాల మధు తదితరులు పాల్గొన్నారు.

